
www.prajasakti.com
ప్రజాశక్తి
శనివారం 2 సెప్టెంబర్ 2023




గృహ సారథులే వారసులు..

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు: గృహ సారథులే వారసులని జగనన్న సచివాలయ కమిటీ కన్వీనర్ తలమంచి సురేంద్ర పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని వెంకన్నపాలెం, కొత్తపాలెం, కోడూరు బిట్-1,2 సచివాలయాల్లో సురేంద్ర బాబు, వైసీపీ నాయకులు, కన్వీనర్లు, వాలంటీర్లు, గృహ సారథులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాలన మరింతగా ప్రజలకు చేరువ చేయడమే లక్ష్యంగా గృహ సారథులు పని చేయాలన్నారు. ప్రతి వలంటీర్ పరిధిలోని గృహ సారథులు వారికి కేటాయించిన 50 కుటుంబాలకు సంబంధించి అర్హులకు సంక్షేమ పథకా లు అందించి, ప్రభుత్వానికి మంచిపేరు తీసుకువచ్చేలా కృషి చేయాలని సురేంద్రబాబు సూచించారు. రానున్న ఎన్నికల్లో వైసిపి మళ్లీ ప్రభుత్వంలోకి వచ్చేలా కృషి చేయాలని సూ చించారు. సమావేశంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న తలమంచి

వైసిపి 'గడప..గడప'కు సాగుతుంది..!

◆రాష్ట్రంలోనే ముందున్న కోవూరు
◆రేపు లక్ష గడప దిగ్విజయం

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం, వైసిపి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జిల్లాలోని ముఖ్యనేతలకు ఫీవర్ తెప్పిస్తుంది. ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇప్పటికే అనేక సార్లు ఎంఎల్‌ఎలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి, ప్రతి నెలా 18 రోజులు సచివాలయాలు, గడప గడపకు తిరగాలని ఆదేశించారు. రాష్ట్రంలోనే కోవూరు ఎంఎల్‌ఎ నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ముందున్నారు. రేపు లక్ష గడపలు పూర్తి చేసుకోనుంది. మైపాడులో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముగ్గురు ఎంపిలు పాల్గొననున్నారు. రెండో స్థానంలో మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఉండగా, మిగిలిన నేతలు అడపా దడపా తూతూ మంత్రంగా ముగిస్తున్నారు. రాష్ట్రంలోనే ముందు వరసలోని ఎంఎల్‌ఎ ప్రసన్నకుమార్‌రెడ్డికి ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి అభినందనలు తెలిపారు.


వృద్ధురాలికి వివరాలు తెలియజేస్తున్న ఎంఎల్‌ఎ

2024 ఎన్నికలే లక్ష్యంగా వైసిపి ప్రతి ఇంటి గడప తట్టాలని నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో పెద్ద ఎత్తున అమలు జరుగుతోన్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల వివరించాలని ముఖ్యమంత్రి వైఎస్‌జగన్ మోహన్‌రెడ్డి నిర్ణయించారు. 2022 మే 11 లాంచనీయంగా దీనిని ప్రారంభించారు. ప్రతి సచివాలయం, ప్రతి గడప తిరగాలని నిర్ణయం తీసుకున్నారు. ప్రతి నెలా కనీసం 18 రోజులు గ్రామాల్లోనే ఉండాలని, అందరినీ కలవాలని నిర్ణయం తీసుకున్నారు. ముఖ్యమంత్రి ఇదే కార్యక్రమంపై అనేక సార్లు ఎంఎల్‌ఎ లతో తాడేపల్లిలో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేశారు. ఎంఎల్‌ఎలు ప్రతి గడపా తిరుగుతున్నా లేదా అనే విషయం తెలుసుకోవాలని ప్రత్యేక టీమ్‌లు ఉన్నాయి. పికె టీమ్‌తో పాటు, ప్రభుత్వ నిఘా సంస్థలను ఇంద కోసం ఉపయోగించుకుంటున్నారు. ఉమ్మడి నెల్లూరు జిల్లాలో ప్రథమ స్థానంలో కోవూరు, రెండో స్థానంలో సర్వేపల్లి నిలిచింది. సమాచారం. మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి మంత్రిగా ఉంటూ, రాష్ట్రమంతా తిరుగుతూ సమయం ఉన్నప్పుడు సర్వేపల్లి నియోజకవర్గంలో గడప గడపకు తిరుగుతున్నారు. కొందరు నేతలు తూతూ మంత్రంగా సాగిస్తున్నారు. మార్చి, ఏప్రిల్, మేలలో ఉష్ణోగ్రతలు తీవ్రంగా ఉండడంతో అనేక మంది నేతలు బయపడి ఇంటికే పరిమితమయ్యారు. కోవూరు ఎంఎల్‌ఎ నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి మే 11 నుంచి విరామం లేకుండా, ముఖ్యమంత్రి ఆదేశాలకు అనుగుణంగా ప్రతి గడప తిరిగినట్లు ఆపార్టీ నేతలు చెబుతున్నారు. వైసిపి అధిష్టానం వద్ద ఉన్న నివేదికలోనూ కోవూరు నియోజకవర్గం రాష్ట్రంలోనే టాప్‌గా నిలిచినట్లు తెలిసింది. ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజలకు వివరించడంతోపాటు, నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి ట్రస్ట్ పేరుతో ఎందరికో ఆర్థిక సాయం, వైద్యసాయం అందిస్తున్నారు. గూడూరు ఎంఎల్‌ఎ వరప్రసాద్ బాగా వెనుక పడ్డారని తెలిసింది. కావలి, సూళ్లూరుపేట, తూతూ మంత్రంగా నిర్వహించగా, నెల్లూరు సిటి ఇటీవల కాలంలో స్పీడ్ పెంచారు. ఎన్నికల సమయానికి అన్ని గ్రామాల్లో, ప్రతి ఇంటిలో ప్రతి ఒక్కరినీ కలవాలని ప్రభుత్వం నిర్ణయంతో కొందరు నేతల్లో ఫీవర్ పట్టుకుంది. సిఎం కార్యాలయం దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిసింది.

రేపు 'లక్ష' గడప దిగ్విజయం..!

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం రాష్ట్రంలోనే కోవూరు నియోజకవర్గం మొదటి స్థానంలో నిలిచింది. 1.07 లక్షల ఇళ్లు ఉండగా, ఎంఎల్‌ఎ నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి రేపటికి లక్ష ఇళ్లను పూర్తి చేయనున్నారు. ఎండలను పక్కన పెట్టి ప్రతి రోజు ఉదయం 8నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, సాయంత్రం 4 నుంచి 7 గంటల వరకు గడప గడపకు పూర్తి చేశారు. వైసిపి నేతలు కొందరు మధ్యలోనే ఈ కార్యక్రమం పక్కన పెట్టిన ఆయన మాత్రం ఆగలేదు. ముఖ్యమంత్రి ఇచ్చిన ఆదేశాల మేరకు జిల్లాలోనూ, రాష్ట్రంలోనూ మొదటి స్థానంలో నిలిచిన ప్రసన్నకుమార్‌రెడ్డిని ఆపార్టీ పెద్దలు, జిల్లా నేతలు ప్రత్యేకంగా అభినందించారు. ప్రతి గడపకు వెళ్లి జగన్ చేసిన సంక్షేమ కార్యక్రమాలు వివరించారు. మైపాడులో ఆదివారం భారీ సభ ఏర్పాటు చేశారు. ముగ్గురు ఎంపిలు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఆదాల ప్రభాకర్‌రెడ్డి, బీద మస్తాన్‌రావును ఈ సభకు ఆహ్వానించినట్లు తెలిసింది.


గడప గడప కార్యక్రమంలో ఎంఎల్‌ఎ ప్రసన్న


ఎంపిడిఒ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న బాధితులు

న్యాయం చేయకపోతే.. ఆత్మహత్య చేసుకుంటా

ప్రజాశక్తి-పొదలకూరు

మాకు న్యాయం చేయకపోతే ఆత్మహత్యలు చేసుకుంటామని బాధితులు పురుగుమందు డబ్బాతో ఎంపిడిఒ కార్యాలయం ఎదుట కూర్చొన్నారు. వివరాలమేరకు..తమ ఇంటిని ఆనుకొని గ్రామంలోని కొందరు ఉద్దేశపూర్వకంగా రామాలయాన్ని కడుతున్నారు.. దీంతో ఆ గుడి నీడ తమ ఇంటి మీద పడే అవకాశం ఉందని మండలంలోని ముదిగేడు గ్రామానికి చెందిన రావూరి శీనివాసులు రెడ్డి, సుబ్బరామిరెడ్డి లు కుటుంబ సభ్యులతో కలిసి శుక్రవారం తమ వెంట తెచ్చుకున్న పురుగుల మందు డబ్బాతో ఎంపిడిఒ కార్యాలయం ఆవరణలో నిరసన వ్యక్తం చేశారు.

ప్రస్తుతం రామాలయం ఉన్న స్థలంలో కాకుండా, తమ ఇంటికి అతి సమీపంలో తమ మీద కక్ష సాధింపు చర్యల్లో భాగంగా రామాలయాన్ని కట్టేందుకు, తమను గ్రామం నుంచి తరిమి వేసేందుకు కుట్రలు చేస్తున్నారని వారు ఆరోపించారు. తాము 50 లక్షల రూపాయలతో రెండు ఇళ్ళు నిర్మించుకున్నాం. ఆ గుడిని తమ ఇంటి దగ్గరగా కడితే గుడి నీడ పడి ఆ ఇల్లు ఎందుకు పనికి రాకుండా పోతుందని కన్నీరు మున్నీరుగా విలపించారు.

న్యాయం కోసం తాము హైకోర్టుని కూడా ఆశ్రయించామని, కోర్టు ఆ గుడిని నిర్మించకుండా స్టే ఇచ్చిందన్నారు. కోర్టు ఆర్డర్‌లను, స్టేని లెక్కచేయకుండా గుడి నిర్మాణానికి ప్రయత్నిస్తున్నారు. దీనిపై కలెక్టర్ గత నెల 21వ తేదీన ఫిర్యాదు చేశాం.

అధికారులు ఎవరూ పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంతో కష్టపడి కట్టుకున్న ఆ ఇల్లు పనికిరాకుండా పోతే, తమకు నిలువ నీడ కూడా లేదని ఆత్మహత్యలే శరణ్యమని వారు బోరున విలపించారు.

ఎసిబి వలలో సబ్ రిజిస్ట్రార్

..మరో ఇద్దరు అరెస్టు
..రూ.40వేలు డిమాండ్
..రూ.30వేలకు ఒప్పందం

ప్రజాశక్తి-కోవూరు

కోవూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం పై ఎసిబి అధికారులు శుక్రవారం దాడి చేశారు. సబ్ రిజిస్ట్రార్‌తోపాటు ఇద్దరు మధ్యవర్తులను అదుపులోకి తీసుకున్నారు. ఎసిబి డిఎస్‌పి జిఆర్‌ఆర్ మోహన్‌రావు తెలిపిన వివరాల మేరకు.. నెల్లూరు జిల్లా కోవూరు పట్టణంలోని రైల్వే ఫీడర్స్ రోడ్‌లో చికెన్ దుకాణం నడుపుతున్న బుధవరపు రాజకుమార్‌కు చెందిన రెండు డాక్యుమెంట్లను రిజిస్ట్రేషన్ చేసుకున్నందుకు సబ్ రిజిస్టర్ కార్యాలయానికి వచ్చారు. అక్కడ మధ్యవర్తులైన వల్లెపు రాము, తిరువీధి రత్నాలను ఆశ్రయించారు. రాజకుమార్ తెచ్చిన రెండు లేఅవుట్లకు అప్రూవల్ లేవని చెప్పిన మధ్యవర్తులు రూ.40 వేలు లంచం ఇస్తే రిజిస్ట్రేషన్ చేస్తామని చెప్పారు. అంత మొత్తం ఇచ్చుకోలేమని కేవలం రూ.30వేలు ఇస్తామని ఒప్పందం కుదుర్చుకున్నారు. మొత్తాన్ని ఇవ్వలేని రాజకుమార్ ఏసీబీ టోల్ ఫ్రీ నెంబర్ అయినా 14400కు ఫోన్ చేసి సమాచారం అందించారు. ఈ ఫిర్యాదుతో స్పందించిన ఎసిబి డిఎస్‌పి మోహన్‌రావు తన సిబ్బందితో కలిసి కోవూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద శుక్రవారం తెల్లవారుజాము నుంచి రిక్కీ నిర్వహించారు. సబ్ రిజిస్ట్రార్ ముట్టాల్సిన లంచాన్ని మధ్యవర్తులైన వల్లెపు రాము, తిరువీధి రత్నంల ద్వారా వసూలు చేసినట్లు గుర్తించారు. తదుపరి ఫిర్యాదు దారుడు లంచం నగదును మధ్యవర్తులకు అందజేశారు. నగదు ఇచ్చిన వెంటనే ఏసీబీ అధికారులు దాడి చేసి నగదు పై ఉన్న వేలిముద్రలు పరిశీలించారు. వారిద్దరితోపాటు సబ్ రిజిస్ట్రార్‌ను అదుపులోకి తీసుకొని విచారించారు. విచారణలో బాధితుడు వద్ద తీసుకున్న రూ.30 వేలతో పాటు అక్కడ పనిచేస్తున్న సిబ్బంది వద్ద అదనంగా రూ.37,300 వేల ఉండటంతో ఆ మొత్తాన్ని కూడా స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడుల్లో ఏసీబీ సిఐ జి ఎల్ శ్రీనివాసరావు, కిరణ్, ఆంజనేయ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.


ఎసిబికి చిక్కిన నిందితులు

ఆహా క్యాంటీన్ ప్రారంభం

ప్రజాశక్తి-నెల్లూరు

రాష్ట్రంలోని పొదుపు సంఘాలను బలోపేతం చేసే క్రమంలో మహిళా సంఘాల్లోని మహిళ సభ్యులను ఆర్థికంగా ఎదిగేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మెప్మా ఆధ్వర్యంలో ఆహా క్యాంటీన్లను ఏర్పాటుకు అనుమతులు ఇచ్చారు. అందులో భాగంగా నగరంలోని కూరగాయల మార్కెట్ సమీపంలో మహిళా పొదుపు సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆహా క్యాంటిన్‌ను విజయా డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూరల్ నియోజకవర్గంకు సంబంధించి నగరంలోని మద్రాస్ బస్టాండ్ కూరగాయల మార్కెట్ ప్రక్కనే మహిళా పొదుపు సంఘాల ఆధ్వర్యంలో ఆహా క్యాంటీన్ ను పార్లమెంట్ సభ్యులు రూరల్ ఇన్‌చార్జ్ ఆదాల ప్రభాకర్ రెడ్డి సూచనల మేరకు ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో 38వ డివిజన్ అధ్యక్షులు దాసరి రాజేష్, జిల్లా వైసిపి ప్రధాన కార్యదర్శి వేలూరు శివ సునీల్ కుమార్ రెడ్డి, సీనియర్ నాయకులు సిహెచ్ హరిబాబు యాదవ్, జిల్లా బిఎస్‌ఎన్‌ఎల్ అడ్వైజర్ కమిటీ సభ్యులు వేలూరు శ్రీధర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


ప్రారంభిస్తున్న కొండ్రెడ్డి రంగారెడ్డి

షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభం

ప్రజాశక్తి-కందుకూరు: కందుకూరు రైతు బజార్ వద్ద నిర్మించిన పురపాలక సంఘ వాణిజ్య సముదాయాన్ని శాసన సభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి మాట్లాడుతూ కందుకూరు మున్సిపాలిటీ పరిధిలో కొత్తగా 40 షాపులు కట్టటానికి నిర్ణయించామని వాటిలో గవర్నమెంట్ ఆఫీస్ ఎదురుగా ఉన్న డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వాణిజ్య సముదాయాన్ని 16 ప్రారంభించారు. స్కందపురి వాణిజ్య సముదాయము 8 గదులు ప్రారంభించడం జరిగింది. ఇంకా ఎక్కడైనా మున్సిపాలిటీ స్థలాలు దురాక్రమణకు అవ్వకుండా కాపాడుకోకపోతే భవిష్యత్తులో ఈ స్థలాలు కనుమరుగవుతాయి. అందుచేతే ఆ స్థలాల్లో రూములు కట్టి మున్సిపాలిటీకి ఆదాయం చేకూర్చటమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. త్యాగరాజు గుడి ఎదురుగా ఉన్న స్థలంలో రెండు రూములు కట్టటానికి ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. కందుకూరులో నిర్మించిన జి ప్లస్ త్రీ భవనాలు నెల రోజుల్లో లబ్ధిదారులకి ఇవ్వడం జరుగుతుంది. ఇది ఆలస్యం అవడానికి కారణం అక్కడ ఎఫిలియంట్ ట్రీట్మెంట్ ప్లాంట్ లేదు. అందుచేత ఆ ట్రీట్మెంట్ ప్లాంటు పూర్తి చేసి అన్ని వసతులు కల్పించి వాళ్లకు ఎలాంటి లోటు లేకుండా మంచినీటి వసతి, రోడ్డు, డ్రెయిన్లు అన్ని సమకూర్చి ఇవ్వడాని కే ఆలస్యమైందన్నారు. కార్యక్రంలో మున్సిపల్ కమిషనర్ ఎస్ మనోహర్, డిఇఇ శ్రీరామమూర్తి, కాంట్రాక్టర్ తలపనేని వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతన్న ఎంఎల్ఎ మహీధర్‌రెడ్డి

8 నుంచి రాజకీయ తరగతులు

ప్రజాశక్తి–నెల్లూరు:ఈనెల 8నుంచి 10వ తేదీ వరకు తిరుపతి నగరంలో నిర్వహించనున్న రాష్ట్ర విద్యా వైజ్ఞానిక రాజకీయ తరగతులను విజయవంతం చేయాలని పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు టి. లెనిన్ ,కార్యదర్శులు మహేష్, జానీలు సంయుక్తంగా పిలుపునిచ్చారు. స్థానిక ఆర్.ఐ.ఒ. కార్యాలయంలో శుక్రవారం ఆర్.ఐ.ఒ, శ్రీనివాసులు పోస్టర్లు ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ పిడిఎస్‌యు నిర్మాత జార్జి రెడ్డి జన్మించిన ఉమ్మడి చిత్తూరు జిల్లా కేంద్రం, ప్రస్తుతం జిల్లా కేంద్రమైన తిరుపతి నగరం లో విద్య వైజ్ఞానిక తరగతులు జరగనున్నాయన్నారు. మొదటిరోజు జార్జిరెడ్డి స్వగ్రామం అయిన చెల్లవారి పల్లి నుండి శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ వరకు జార్జిరెడ్డి స్మారక బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నామని ఈ ర్యాలీలో ముఖ్య అతిథులుగా జార్జిరెడ్డి సహచరులు ప్రదీప్ , జార్జిరెడ్డి మూవీ హీరో డైరెక్టర్ హాజరవుతారన్నారు .ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు నాయకులు పాల్గొన్నారు.

ఓట్ల తొలగింపుపై క్షేత్రస్థాయిలో పరిశీలన

ప్రజాశక్తి-నెల్లూరు : ఓటర్ల జాబితా నుండి ఓటు తొలగించిన విషయమై క్షేత్ర స్థాయిలో వాస్తవ పరిస్థితిని పలు మండలాల్లో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం. హరి నారాయణన్ శుక్రవారం తనిఖీ చేశారు. జిల్లా ఎన్నికల అధికారిగా సర్వేపల్లి నియోజకవర్గం లోని మనుబోలు మండలం, చెర్లోపల్లి, గోవిందరాజపురం, జట్ల కొండూరు, కొండూరు సత్రం, వెంకటాచలం మండలం ఇస్కపాలెం తదితర గ్రామాల్లో చనిపోయిన, రెండు ఓట్లు ఉన్న వారి ఓటు తొలగింపు, వేరే చోటుకు బదిలీ అయిన ఓటు తొలగించడం పై వాస్తవ పరిస్థితిని వారి ఇంటికి వెళ్లి పరిశీలించారు. చనిపోయారా , ఇక్కడ లేకుండా వేరే ప్రాంతాలకు వెళ్లి పోయారాయని కుటుంబ సభ్యులను, పరిసర ప్రాంతాల వారిని ఆరాతీశారు. ఓటు తొలగించే ముందు వారి కుటుంబ సభ్యులకు తెలియజేసారా లేదాయని విచారించారు. మాకు తెలియజేసే మరణించిన వారి ఓటు తొలగించారని కుటుంబ సభ్యులు కలెక్టర్ కు తెలిపారు. ఓటరు జాబితా నుండి ఓటు తొలగించు విషయమై ర్యాండం తనిఖీలలో భాగంగా సర్వేపల్లి నియోజకవర్గం తో పాటు రూరల్ నియోజకవర్గంలోని పడారు పల్లి, జ్యోతినగర్, గాంధీ నగర్ తదితర ప్రాంతాల్లో పర్యటించి పరిశీలించారు. కలెక్టర్ వెంట మనుబోలు, వెంకటాచలం, రూరల్ తహసీల్దార్లు శివకష్ణయ్య, వెంకటేశ్వర్లు, గోపికష్ణ, బిఎల్‌ఒలు, తదితరులున్నారు.




స్కానింగ్ సెంటర్లలో పరిశీలన

ప్రజాశక్తి-కందుకూరు: పట్టణ పరిధిలో అల్ట్రా సౌండ్ స్కానింగ్ సెంటర్లను కందుకూరు ఉప జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ ఎం. ప్రియంవద ఏరియా హాస్పిటల్, సుల్తాన్ మొహిదీన్ నర్సింగ్ హోమ్, సంకల్ప హాస్పిటల్, కోటారెడ్డి హాస్పిటల్‌లలో స్కానింగ్ సెంటర్లను తనిఖీలు చేశారు. ఈ పర్యవేక్షణ లో భాగంగా లింగ నిర్ధారణ పరీక్షలు చేసినా, ప్రోత్సహించినా అటువంటి వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు. స్కానింగ్ సెంటర్లలో జరిగే రికార్డులను అన్నింటినీ పరిశీలించారు. ముఖ్యంగా లింగ నిర్ధారణ చట్ట ప్రకారం నేరం అని అందరికీ తెలిసేటట్లుగా స్కానింగ్ సెంటర్లలో కనిపించేటట్లు ఉండాలని తెలిపారు.కార్యక్రమంలో పట్టణ వైద్యాధికారి డాక్టర్ పి. బ్యూలా గ్రేస్ తదితరులు పాల్గొన్నారు.


పరిశీలిస్తున్న దృశ్యం

రైతులకు శిక్షణ

ప్రజాశక్తి-కందుకూరు: మండల వ్యవసాయాధికారి కార్యాలయంలో నెల్లూరు ఆత్మ సౌజన్యంతో మండల వ్యవసాయాధికారి వి రాము అధ్వర్యంలో రైతులకు పంటల సాగుకు సమాయత్తంకు సంబంధించి శిక్షణ కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సిటిఆర్‌ఐ శాస్త్రవేత్త డాక్టర్ అనురాధ మాట్లాడుతూ రైతులు ప్రస్తుతం మినుము పంటలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వర్షాలు పడితే ఈ నెలాఖరు లోపల పియు 31 లేదా పియు 38 రకాలను కార్బన్ డైజీమ్ తెగులు మందుతో విత్తన శుద్ధి చేసి వేయాలని, మిరప, పోగనార్లు వేసే రైతులు ఎత్తైన బెడ్ తయారు చేసి, నీరు బయటకు పంపే విధంగా చేయాలని తెలిపారు,కార్యక్రమంలో వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు,



మాట్లాడుతున్న అధికారి రాము

ప్రజాశక్తి-ఉలవపాడు: మండల కేంద్రంలో ఉలవపాడు వ్యవసాయ శాఖ ఆత్మ వారి సౌజన్యంతో రైతులకు మండల స్థాయి శిక్షణ కార్యక్రమం శుక్రవారం నాడు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వనరుల కేంద్రం నెల్లూరు వ్యవసాయ సహాయసంచాలకులు మారుతి దేవి పాల్గొని మాట్లాడారు. చిరుధాన్యాల్లో ఇనుము ఖనిజలవణాలు, పీచు పదార్థాలు అధికమని పేర్కొన్నారు. వీటిలో అనేక రకాల పోషకాలు చేరడానికి చాలా మేలు అన్ని విధాలుగా ఉపయోగపడతాయని పేర్కొన్నారు.ప్రకతి వ్యవసాయ పద్ధతులతో చిరుధాన్యాలని సాగు చేసుకోవాలని, వాటి సాగు వివరాలను వివరించారు. కషి విజ్ఞాన కేంద్రం నెల్లూరు పంటలు ఉత్పత్తి విభాగ శాస్త్రవేత్త డాక్టర్ కే కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వరి మరియు వేరుశనగ పంటల్లో ఎరువులు కలుపు యాజమాన్య పద్ధతులను వివరించారు. కార్యక్రమంలో మండల స్థాయి రైతులు వి.ఎ.ఏలు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న అధికారి మారుతీదేవి

జగనన్న లేఅవుట్‌లో పరిశీలన

ప్రజాశక్తి-వెంకటాచలం: స్థానిక జగనన్న లేఅవుట్‌లో గహ నిర్మాణ శాఖ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ నాగరాజు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఇళ్లను త్వరగా పూర్తి చేసి లబ్ధిదారులకు అందించాలన్నారు. గహాలకు రంగులు వేసి కుళాయి, విద్యుత్ కనెక్షన్ విద్యుత్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. లేఅవుట్‌లో గహాలు ప్రారంభించడానికి 100 ఇళ్లకు తక్కువ కాకుండా పూర్తి చేయాలన్నారు.

సమస్యలు పరిష్కరించాలని సమరభేరి


నెల్లూరులో వినతిపత్రం సమర్పిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-నెల్లూరు

స్థానిక 52వ డివిజన్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలంటూ కోరుతూ స్థానిక సచివాలయ అడ్మిన్‌కు సిపిఎం నాయకులు వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు జిల్లా కమిటీ సూచనల మేరకు ఆగస్టు 30 నుంచి సెప్టెంబరు 4వ తేదీ వరకు నగరకమిటీ సమరభేరీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. అందులో భాగంగా శుక్రవారం 52వ డివిజన్ పరిధిలోని సచివాలయ అడ్మిన్ చైతన్యను కలిసి స్థానిక సమస్యలను వివరించి, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరారు. అనంతరం స్థానిక సిపిఎం శాఖ నాయకులు మాట్లాడుతూ తమ డివిజన్‌లో ప్రధాన సమస్యలైన రహదారుల నిర్మాణం, ముస్లీం శ్మశాన వాటికలో నీటి సదుపాయం, విరిగిన విద్యుత్తు స్థంబాల స్థానంలో నూతన స్థంబాల ఏర్పాటుకు కృషి చేయాలన్నారు. అనంతరం సచివాలయ అడ్మిన్ చైతన్య మాట్లాడారు. కార్యక్రమంలో శాఖ కార్యదర్శి షేక్ అమాన్, సభ్యులు షేక్ చాన్ బాషా షేక్ అలీ, షేక్ ఉస్మాన్, రమణమ్మ, షేక్ రియాజ్ లు పాల్గొన్నారు.

ముత్తుకూరు: మండలంలోని పిడతా పోలూరు సచివాలయం దగ్గర నిరసన కార్యక్రమం నిర్వహించారు. ధరలు తగ్గించాలని ఉద్యోగాలు కల్పించాలని కరెంటు ఛార్జీలు తగ్గించాలని ప్రతి కుటుంబానికీ ప్రత్యేక ప్యాకేజీ ద్వారా కట్ట బియ్యం నెలకు రూ.3వేల చొప్పున ప్రకటించాలని పిడతా పోలూరు సచివాలయం కన్వీనర్ శేషగిరిరావుకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సిపిఎం ముత్తుకూరు మండల కార్యదర్శి గడ్డం అంకయ్య, శాఖ కార్యదర్శి షేక్ సలాం బ్రహ్మ దేవి, మోహనయ్య, చంతాటి రవి, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు: నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని సిపిఎం మండల కార్యదర్శి వేగూరు వెంకయ్య డిమాండ్ చేశారు. పెంచిన విద్యుత్ ఛార్జీలను, నిత్యావసర సరుకుల ధరలను తగ్గించాలని ప్రజల వద్ద నుంచి చేపట్టిన సంతకాల సేకరణ శుక్రవారం మండలంలోని వరకవిపూడి, ఈదూరు, మల్లి కార్జున్ పురం, పేడూరు, ఇస్కపాలెం గ్రామాల్లో కొనసాగింది. సిపిఎం నాయకులు ఈపూరు లక్ష్మయ్య, కాల్తిరెడ్డి రమణమ్మ, పచ్చా మధు, బండి శౌరిల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం శాఖ కార్యదర్శి వెంకయ్య పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అనం తరం సచివాలయాల్లో అర్జీలు అంద జేశారు.కార్యక్రమంలో పేడూరు శాఖ సభ్యులు రాధయ్య, వెంకటసుబ్బయ్య, రమణమ్మ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-గుడ్లూరు: పెంచిన కరెంట్ చార్జీలు తగ్గించాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో గుడ్లూరు సచివాలయం 1కార్యాలయం వద్ద ధర్నా జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం మండల కన్వీనర్ జి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలపై పెను భారాలు వేయడం సరైనది కాదని అన్నారు. కార్యక్రమంలో, సిపిఎం నాయకులు ఎం.జాలయ్య, దామా కష్ణయ్య,కె అంజయ్య,పి.నాగేశ్వరరావు ,ఎన్ తిరుపా లు, సిఐటియు ఆటో యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు జి రాజేష్ టి ఓంకార్ కోశాధికారి మన్నెం సుబ్రమణ్యం మహిళలు కె లక్ష్మి కాంతం,పి కోటమ్మ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉలవపాడు: ప్రజా సమస్యలు పరిష్కరించాలని సిపిఎం ఆధ్వర్యంలో జరుగుతోన్న సమరభేరి కార్యక్రమంలో భాగంగా ఉలవపాడు పంచాయతీ లోని గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలపై గ్రామ సచివాలయంలో సీనియర్ అసిస్టెంట్ రాజశేఖర్ రెడ్డి కి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్ర మంలో పాల్గొన్న సిపిఎం ఉలవపాడు మండల కార్యదర్శి జీవీబీకుమార్ మాట్లాడారు.కార్యక్రంలో సిపిఎం నాయకులు ఎస్‌డి గౌస్‌బాషా, ఏలూరి నాగరాజు, రాపూరి కోటేశ్వరరావు, ఎస్‌కె సుల్తాన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కందుకూరు: కందుకూరు సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సచివాలయం వద్ద శుక్రవారం ధర్నా జరిగింది. ఈ ధర్నాను ఉద్దేశించి సిపిఎం పట్టణ కమిటీ నాయకులు ఎస్.కె మున్వర్ సుల్తానా మాట్లాడుతూ ఈరోజు ధరలు ఆకాశాన్ని అంటీనియని కూరగాయలు పప్పు ఉప్పు కొనే వీలు లేకుండా పోయిందన్నారు. ఒక ఫ్యాను ఒక లైటు ఉన్నా కూడా వందల రూపాయల్లో బిల్లులు వస్తున్నాయని ఎందుకు ఈ చార్జీలు పెరుగుతున్నాయో ప్రజలకు అర్థం కావట్లేదు అని అన్నారు. అనంతరం వినతి పత్రాన్ని సచివాలయ అధికారులకు అందజేశారు. అధికారులు అర్జీ తీసుకొని సమస్యని పై అధికారుల దష్టికి తీసుకొని పోయి సమస్య పరిష్కారానికి కషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఎ గౌస్, టి వెంకటరావు ఎం పద్మ, ఎస్కే షాహిదా పాల్గొన్నారు.


గుడ్లూరులో వినతిపత్ర సమర్పిస్తున్న నాయకులు

రైతు సంక్షేమమే వైసిపి ధ్యేయం

ప్రజాశక్తి-నెల్లూరు

రాష్ట్రంలోని రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతాంగానికి అవసరమైన అన్ని సేవలు అందిస్తూ, రైతుల సంక్షేమమే ధ్యేయంగా రైతుల అభివద్ధే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. వైఎస్సార్ రైతు భరోసా పథకం ద్వారా రాష్ట్రంలోని పంట సాగుదారు హక్కు పత్రాలు (సీసీఆర్సీలు) పొందిన వారిలో అర్హులైన 1,46,324 ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన కౌలు రైతులు, దేవాదాయ భూముల సాగుదారులకు తొలి విడత రూ.7500 చొప్పున వరుసగా ఐదవ విడతలు వైఎస్సార్ రైతు భరోసా సాయంగా రూ.109.74కోట్లు, పంట నష్టపోయిన 11,373 మంది రైతులకు ఇన్పుట్ సబ్సిడీగా రూ.11.01కోట్లు మొత్తం రూ.120.75 కోట్లను రైతుల ఖాతాలకు జమ చేసే బహత్తర కార్యక్రమాన్ని శుక్రవారం తాడేపల్లిలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నుండి ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్ రైతు భరోసా– పిఎం కిసాన్ పథకాన్ని 2019 అక్టోబర్ నెలలో ప్రారంభించుకొని ఈ పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నాయకత్వంలో సమర్ధవంతంగా నిర్వహించుకొంటూ పెట్టుబడి సాయం కింద సంవత్సరానికి రూ.13,500 ల వంతున అందచేయడం జరుగుచున్నదన్నారు. ఈ సంధర్భంగా కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, కలెక్టర్ . హరి నారాయణన్, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ దొడ్డంరెడ్డి నిరంజన్ బాబు రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖాధికారి సుధాకర్ రాజు, సుబ్బారెడ్డి, ఎపిఎంఐపి పిడి శ్రీనివాసులు, కౌలు రైతుల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

రహదారిని మూసేశారని ఫిర్యాదు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు మండలం బట్టేపాడు గ్రామంలోని వడ్డెర కులస్తులు సుమారు 70 కుటుంబాలు నివసించే వడ్డెరపాలెం లో ఎన్నో ఏళ్లుగా మురుగు కాలువ ప్రవహిస్తూ రహదారిగా ఉన్న ప్రాంతాన్ని అదే గ్రామానికి చెందిన ప్రసాద్ అనే వ్యక్తి మూసేశారంటూ వెంటనే సమస్య పరిష్కారం చేయాలంటూ ఆరోపిస్తూ ఆత్మకూరు ఎంపిడిఒ, తహశీల్దార్ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కాలనీకి చెందిన టిడిపి నియోజకవర్గ వడ్డెర సాధికార సమితి అధ్యక్షులు చల్లా మాల్యాద్రి, ఉప్పు దీక్షయ్య మాట్లాడుతూ తాము నివసించే ప్రాంతంలో సుమారు 70 కుటుంబాలున్నాయని తమ ఇళ్లల్లో వాడుకున్న మురుగు నీరు వెళ్లేందుకు ఉన్న మార్గాన్ని అలాగే సమీప పెన్నా నదికి వెళ్లేందుకు ఎన్నో ఏళ్ల గా వాడుకలో ఉన్న రహదారిని తమ సొంత స్థలమని స్వార్థపూరితంగా రాజకీయ కక్షతో తమ గ్రామానికి చెందిన ప్రసాద్ అనే వ్యక్తి ఆ దారిని మూసివేయడంతో తీవ్ర ఇబ్బంది పడుతున్నామన్నారు. దీనిపై తగు చర్యలు తీసుకొని అతి ముఖ్యమైన ఈ సమస్యను పరిష్కరించాలని లేకుంటే ఈ మురికి నీరు నిల్వతో కాలనీవాసులు వ్యాధిగ్రస్తులవుతారని తెలిపారు. అలాగే తమ కాలనీ వాసుల కర్మకాండలు నిర్వహించుకునేందుకు మరియు తమ పొలాలకు వెళ్లేందుకు ప్రధాన దారి అయినా ఈ దారి మూసి వేయడంతో తీవ్ర ఇబ్బందిగా ఉందని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి రూరల్ అధ్యక్షులు సుంకర పెంచల చౌదరి, టిడిపి వడ్డెర సాధికార సమితి నియోజకవర్గ అధ్యక్షులు చల్లా మాల్యాద్రి, ఉప్పు దీక్షయ్య, చల్లా చిన్న రమణయ్య, వాకాటి శీనయ్య, ఉప్పు భాస్కర్, చల్లా శ్రీనివాసులు తదితరులు హాజరయ్యారు.

భోజన ప్యాకెట్లు వితరణ

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణం జనతాపేట నివాసులు, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా విశ్రాంత ఉద్యోగి ఎమ్.తులసి తల్లి ఎమ్.ఈశ్వరమ్మ 8వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం సంయుక్త సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సురేంద్ర ఆధ్వర్యంలో జనతాపేటలోని దాత ఇంట్లో 10 మంది నిరుపేద వృద్ధులకు చీరలు, జాకెట్లు, భోజనం ప్యాకెట్లు, అరటిపండ్లు వితరణ చేశారు. కార్యక్రమంలో తులసి భర్త విశ్రాంత ప్రిన్సిపాల్ తలారి.పోతురాజు, వారి కుటుంబ సభ్యులు తెలంగాణ న్యాయవాదులు కలసి నిరుపేద వృద్ధులకు చీరలు, జాకెట్లు, భోజనం ప్యాకెట్లు అందజేశారు. ఈ సందర్భంగా పోతురాజు మాట్లాడుతూ తన సతీమణి తులసి వారి అమ్మ పేరు ప్రతి సంవత్సరం వస్త్ర దానం చేయడం సంతోషంగా ఉందని తెలిపారు. ప్రస్తుత తన సతీమణి తులసి హైదరాబాద్ లో ఉద్యోగ రీత్యా ఉన్నందువల్ల ఈ కార్యక్రమానికి అందుబాటులో లేదని తెలిపారు. పేదలకు ప్రతి నిత్యం సేవలందిస్తూ ముందుకు పోతున్న సంయుక్త సేవాసంస్థ సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా సంయుక్త సేవాసంస్థ సురేంద్ర మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా పేదలకు సహాయం అందజేసిన తులసికి ధన్యవాదాలు తెలుపుకున్నామన్నారు.

ప్రతిరోజూ రికార్డులను పూరించాలి



ప్రజాశక్తి-ఉదయగిరి : మధ్యాహ్న భోజన అన్ని రికార్డులను ప్రతిరోజు పూరించాలని మండలం విద్యాశాఖ అధికారి-2 తోట శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల దుంపవారిపల్లి పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో స్వచ్ఛ పక్వాడ-సత్య విద్యాలయ ప్రతిజ్ఞ చేయించి విద్యార్థులకు కరోనా సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, శుభ్రత పరిశుభ్రత, ఆరోగ్యంగా ఉండాలంటే తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేశారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని రుచి చూసి విద్యార్థి సంఖ్యకు అనుగుణంగా తగిన మోతాదులో పప్పు, నూనె ఇతర వస్తువులు వేయడంతో పప్పు రుచిగా ఉందని మధ్యాహ్న భోజన నిర్వాహకులను అభినందించారు. అందరూ మధ్యాహ్న భోజన నిర్వాహకులు ఈ విధంగా రుచికరంగా తయారు చేయాలని సూచించారు. ముఖ్యంగా పాఠశాల అన్ని రికార్డులను పరిశీలించారు. మధ్యాహ్న భోజనానికి సంబంధించిన బియ్యం, గుడ్లు, చిక్కీల రికార్డులను ప్రతిరోజు అప్డేట్ చేసుకుంటూ పూరించాలని ప్రధానోపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

3న షూటింగ్‌బాల్ సెలక్షన్

ప్రజాశక్తి-కావలి : జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ మూడవ తేదీ ఆదివారం మధ్యాహ్నం రెండు గంటలకు నెల్లూరు జిల్లా షూటింగ్ బాల్, స్త్రీ, పురుషులకు జిల్లా సెలక్షన్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సెలక్షన్లో సెలెక్ట్ అయిన క్రీడాకారులు సెప్టెంబర్ 8,9,10 తేదీన జిల్లా కావలిలో జరిగే రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ టోర్నమెంట్లో జిల్లా తరఫున పాల్గొంటారన్నారు. ఈ జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ సెక్రెటరీ పి.దిలీప్, అధ్యక్షులు వై.లావణ్య, ట్రెజరర్ సి.హెచ్.మణికంఠ, డాక్టర్ ప్రసాద్‌రెడ్డి తెలియజేశారు.

ముగిసిన బాలల క్రీడాపోటీలు

ప్రజాశక్తి-కావలి : విశ్వోదయ డాక్టర్ రామ్‌సెంటర్ ఆధ్వర్యంలో డాక్టర్ డి.ఆర్. బాలల దినోత్సవ పోటీలలో భాగంగా శుక్రవారం వాలీబాల్, కబడ్డీ, బ్యాడ్మింటన్, ఖోఖో ఫైనల్ పోటీలు పోటాపోటీగా హోరాహోరీగా ఉత్కంఠగా సాగాయి. ఈ పోటీలు పి.ప్రసాద్ రెడ్డి పి.డి ఆధ్వర్యంలో జరిగాయి. కార్యక్రమాలు విశ్వోదయ రెక్టార్ దొడ్ల వినయకుమార్ రెడ్డి, రామ్ సెంటర్ చైర్మన్ దొడ్ల మనోహర్ రెడ్డి, డైరెక్టర్ కూనం తాతిరెడ్డి, ప్రిన్సిపాల్ ఇన్‌ఛార్జ్ ఆర్.మాల్యాద్రి పర్యవేక్షణలో జరిగాయి.

ఘనంగా ఓరియంటేషన్ ప్రోగ్రాం

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం కడనూతలలోని రామిరెడ్డి సుబ్బరామిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం మొదటి సంవత్సరం బీటెక్ చేరిన విద్యార్థులకు ఓరియంటేషన్ ప్రోగ్రాం ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పివిఎస్ ప్రసాద్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాల అందజేస్తున్న అన్ని సౌకర్యాలను అందుబాటులో ఉన్న నాన్ కరికులం ఎక్స్ ట్రా కరికులం గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. తదనంతరం అన్ని విభాగాల అధిపతులు పాల్గొని వారివిభాగాల్లో అందజేస్తున్న సౌకర్యాలు గురించి పిల్లలకు వారి తల్లిదండ్రులకు తెలియజేశారు. కళాశాల పరిపాలనాధికారి ఆర్.వి.రమణారెడ్డి అన్నివిభాగాల అధిపతులు ప్లేస్మెంట్ అధికారులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల నివారణపై వీడియో కాన్ఫరెన్స్

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : కమిషనర్ ఫ్యామిలీ వెల్ఫేర్ జె.నివాస్ ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, ప్రోగ్రాం ఆఫీసర్లు జిల్లా వ్యాధి నిరోధక శాఖ అధికారులు 26 జిల్లాలో ఉన్న అధికారులతో శుక్రవారం అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అందులో భాగంగా ఆత్మకూరు పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయంలో మహిమలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అధికారిని డాక్టర్ అనూష కుమారి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కమిషనర్ ఫ్యామిలీ వెల్ఫేర్ నివాస్ వైద్యాధికారులకు సీజనల్ లో సంక్రమించే డెంగీ, మలేరియా వ్యాధుల నివారణ తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజల్లో అవగాహన కల్పించారు. ఆ వ్యాధుల నివారణకు దోమల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి తెలియజేశారు. దోమల నివారణకు ఎబిట్ పిచికారి చేయించాలని సూచించారు. గ్రామాలలో నిర్వహిస్తున్న ఫ్యామిలీ డాక్టర్స్ విధానం గురించి సమీక్షించారు. ఆరోగ్య విస్తరణ అధికారి సిహెచ్ మల్లంకొండయ్య తదితరులున్నారు.

ఓటర్ల జాబితా పరిశీలన

ప్రజాశక్తి-సంగం : సంగం సచివాలయం-3లో ఓట్ల తొలగింపుపై శుక్రవారం స్పెషల్ ఆఫీసర్ ఎం.వి.సుధాకర్ ఓటర్ల జాబితాని పరిశీలించి, తొలగించిన ఓట్ల పై గ్రామంలో ఫీల్డ్ విజిట్ చేశారు. ఈ సందర్భంగా తొలగించిన ఓటర్ల ఇళ్ల వద్దకు స్వయంగా వెళ్లి తనిఖీ చేశారు. ఓటు తొలగింపుపై ఓటర్‌కు క్షుణ్ణంగా ఎందుకు తొలగించారో వివరించి వారి అంగీకారం తీసుకున్నారు. ఆత్మకూరు నియోజకవర్గం మొత్తం తొలగించిన ఓట్లపై ఫీల్డ్ విజిట్ చేస్తున్నామని ఆయన తెలిపారు.

'భూ హక్కు - భూ సురక్ష'

ప్రజాశక్తి-సంగం : సంగం గ్రామంలో వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూ హక్కు-భూ సురక్ష పథకంలో భాగంగా రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్ అశోక్ కుమార్ డ్రోన్ ద్వారా భూ సర్వే నిర్వహించారు. సర్వేయర్‌తో పాటు ప్రత్యేక బృందం ఈ సర్వేను చేపట్టింది. అనంతరం రైతుల వద్దకు వెళ్లి వివాదాలు పరిష్కారం దిశగా భూ సర్వే చేపడతా మన్నారు. కార్యక్రమంలో కమ్యూనిటీ సర్వేయర్ సుందర్ పాల్గొన్నారు.

లక్ష కుంకుమార్చన

ప్రజాశక్తి-సంగం : సంగంలోని కామాక్షీదేవి సమేత సంగమేశ్వరాలయంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా లక్ష కుంకుమార్చనను వైభవంగా నిర్వహించారు. ముందుగా స్వామి అమ్మవార్లకు సుగంధ ద్రవ్యాలతో అభిషేకాలు నిర్వహించారు.

అయ్యన్నపాత్రుడు అక్రమ అరెస్టుపై ఖండన



ప్రజాశక్తి-కందుకూరు : టిడిపి సీనియర్ నాయకులు, మాజీమంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడుపై కష్ణాజిల్లా పోలీసులు కేసు నమోదుచేసి విశాఖపట్నం విమానాశ్రయంలో అక్రమంగా అరెస్టుచేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే ఒక ప్రకటనలో తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ బాబు, టిడిపి జాతీయ, రాష్ట్రస్థాయి నాయకులపై వైసిపి నాయకులు పేర్ని నాని, వల్లభనేని వంశీ, కొడాలి నాని, అంబటి రాంబాబు, ఆర్.కే. రోజా చేసిన, చేస్తున్న అనుచిత వ్యాఖ్యలపై కేసులు ఉండవా అని పోలీసు అధికారులను మోషే ప్రశ్నించారు. పోలీసు అధికారులు అందరిని ఒకేలా చూడాలని ఒకరిని నెత్తికెత్తుకొని మరొకరిని కింద పడేస్తామంటే మంచిదికాదన్నారు.

నిత్యావసర ధరలను తగ్గించాలి : సిపిఎం

ప్రజాశక్తి-కావలి రూరల్

సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు పెరిగిన నిత్యావసర ధరలు కరెంటు చార్జీలు ఇంటి పన్ను చెత్త పన్ను ఛార్జీలను తగ్గించాలని కోరుతూ శుక్రవారం 17వ వార్డు హరిజనవాడ గిరిజన కాలనీ ఏరియాల్లో కరపత్రాలను పంచుతూ పోరుయాత్రను నిర్వహించారు. అనంతరం బుడంగుంట 15వ నెంబర్ సచివాలయంలో అడ్మిన్ పెంచల బాబుకి అర్జీనిచ్చారు. సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ పెరిగిన ధరలతో ప్రజలు అల్లాడిపోతున్నారని కొని తినలేని పరిస్థితిలో పేదలు ఉన్నారని ధరలు తగ్గించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు. కేంద్ర ప్రభుత్వం కొన్ని భారాలను ప్రజలపై మోపితే రాష్ట్ర ప్రభుత్వం మరికొన్ని భారాలను ప్రజలపై



అర్జీ ఇస్తున్న సిపిఎం నాయకులు

మోపిందని ఈ భారాలతో ప్రజలు సతమతమవుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు భోగిశెట్టి కిష్టయ్య, పసుపులేటి శ్రీనివాసులు, తలపల రత్నం, పసుపులేటి పెంచల నరసింహం, కార్యకర్తల పాల్గొన్నారు.

శాంతినగర్‌లో సిపిఎం పోరుయాత్ర

ప్రజాశక్తి-కావలి రూరల్ : సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శాంతినగర్ శాఖ ఆధ్వర్యంలో 20వ వార్డు శాంతినగర్‌లో పోరుయాత్రను నిర్వహించారు. అనంతరం 18వ నెంబర్ సచివాలయంలో సెక్రెటరీ రాకేష్‌కు అర్జీనిచ్చారు. ఈ సందర్భంగా ఆ శాఖ కార్యదర్శి వై.కృష్ణమోహన్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విపరీతంగా నిత్యావసర వస్తువుల ధరలను పెంచిందని పెరిగిన ధరలను తగ్గించడంలో ఘోరంగా విఫలమయ్యాయన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెరిగిన అన్ని రకాల ధరలను తగ్గించాలని ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం పెంచిన అన్ని రకాల చార్జీలను తగ్గించాలని డిమాండ్ చేశారు. పెరిగిన ధరలు తగ్గించేంతవరకు ప్రజా ఆందోళన కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు పసుపులేటి తిరుపాలు, వి బాబురావు, పి సత్య నారాయణ, సాయి,సత్య, కార్యకర్తలున్నారు.

ఎల్ఆర్ అగ్రహారం సర్పంచ్ ప్రమాణస్వీకారం

ప్రజాశక్తి-జలదంకి

రాజకీయాలకు కుల, మతాలకు అతీతంగా చిత్తశుద్ధితో పనిచేస్తానని ఎల్ఆర్ అగ్రహారం నూతన సర్పంచిగా ప్రమాణ స్వీకారం చేసిన మంగళ తిరుమల పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఎంపియుపి స్కూల్లో సర్పంచ్ పదవి ప్రమాణోత్సవం నిర్వహించారు. స్థానిక పంచాయతీ కార్యదర్శి జి.సురేంద్ర ఆధ్వర్యంలో తిరుమల ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాలకు, కుల, మతాలకతీతంగా స్థానిక ప్రజలు తనకు ఓట్లు వేసి తన విజయానికి అండగా నిలిచారన్నారు. తాను కూడా ప్రజల విశ్వాసానికి కట్టుబడి చిత్తశుద్ధితో పనిచేస్తానని ప్రమాణం చేశారు. ఇటీవల జరిగిన ఉప ఎన్నికలలో అధికార పార్టీకి చెందిన ఇద్దరు అభ్యర్థులు రంగంలోకి దిగి ప్రజలను ప్రేలో బాలకు గురి చేసినప్పటికీ, ప్రతిపక్ష పార్టీకి చెందిన తనను గెలిపించారన్నారు. తనపై ప్రజలు చూపిన



ప్రమాణస్వీకారం చేస్తున్న సర్పంచ్ తిరుమల

ఆదరణకు తాను కట్టుబడి పంచాయతీ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. నిష్పక్షపాతంగా సేవలు చేసి అందరి ప్రశంసలు పొందుతానన్నారు. కార్యక్ర మంలో స్థానిక టిడిపి నాయకులు కొర్రపాటి రామారావు, గుర్రం ప్రవీణ్, ఒంటేరు జయచంద్ర రెడ్డి, మంగళ శ్రీనివాసులు, గొట్టిపాటి శ్రీధర్, గాలి శ్రీనివాసులు, మంగళ కోటేశ్వరరావు, ఎడవల్లి నాగేశ్వరరావు, మంగళ తిరుమల 9వ వార్డు నెంబర్ (టిడిపి) వర్ధినేని వేణు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

దేశ ఆర్థికవ్యవస్థలో 'ఎల్ఐసి' కీలకం



ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

దేశ ఆర్థిక అభివృద్ధికి ఎల్ఐసి ప్రముఖ పాత్ర వహిస్తుందని ఆర్‌టిసి డిఎం కరీమున్నీసా అన్నారు. శుక్రవారం ఆత్మకూరు పట్టణంలోని భారతీయ జీవిత బీమా సంస్థ ఆత్మకూరు బ్రాంచ్‌లో 67వ బీమా వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఆర్‌టిసి డిపో మేనేజర్ కరీమున్నీసా ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతీయ జీవిత బీమా సంస్థ దేశ ఆర్థిక అభివృద్ధికి ప్రముఖ పాత్ర వహిస్తుందన్నారు. ప్రభుత్వ సంస్థలకు ఆర్థికంగా చేయూతనిస్తుందని తెలిపారు. అలాగే సీనియర్ బ్రాంచ్ మేనేజర్ మెహ్ర కుమార్ మాట్లాడుతూ ఎల్ఐసి 68 శాతం ప్రీమియం 78 పాలసీలు మార్కెట్‌లో ముందంజలో ఉందని ప్రజల డబ్బు ప్రజలకు ప్రజల కోసమే అన్నట్లు సంస్థ అభివృద్ధి గురించి మాట్లాడారు. కార్యక్రమంలో ఆఫీసర్లు ఎబిఎం శివకుమార్, నాగరాజు దశయ్య, యూనిట్ కార్యదర్శి ఎవి రమణయ్య, ఆఫీసు సిబ్బంది టీ రమేష్, ప్రవీణ్, మన్సూర్, నరసింహారెడ్డి, డెవలప్మెంట్ ఆఫీసర్లు మునీశ్వరయ్య, ఏజెంట్ మిత్రులు పాలసీదారులు అందరూ పాల్గొన్నారు.

ప్రవీణ్ ప్రకాష్‌ను కలిసిన ఎంఎల్‌సి పర్వతరెడ్డి



ప్రజాశక్తి-నెల్లూరు

విజయవాడలో పాఠశాల విద్య ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్‌ను శుక్రవారం ఎంఎల్‌సి పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి కలిశారు. 9న పాఠశాల విద్య ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్‌ను నెల్లూరుకు ఆహ్వానించారు. సెప్టెంబర్ 9న ప్రభుత్వ ఉపాధ్యాయులు, విద్యార్థులకు నెల్లూరులో గౌరవ ప్రవీణ్ ప్రకాష్‌తో నిర్వహించే విషయమై చర్చించారు. దానికి ప్రవీణ్ ప్రకాష్ సదస్సుకు విచ్చేస్తానని తెలియజేశారు. ప్రవీణ్ ప్రకాష్ ద్వారా విద్యా సదస్సు ఏర్పాటు చేసి విద్యార్థులకు ముఖ్యంగా కెరీర్ గైడెన్స్, ట్యాబుల నిర్వహణ, టోఫెల్ పరీక్షపై అవగాహన తదితర అంశాల గురించి వివరించారు. విద్యకు ప్రభుత్వం కల్పిస్తున్న ప్రాధాన్యత, విద్యార్థుల అభివృద్ధికి పాఠశాలల్లో ప్రభుత్వం తీసుకొస్తున్న సంస్కరణలు, వసతులు గురించి తెలియజేసి ప్రతి ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని సమాజంలో అత్యుత్తమంగా తయారు చేసే నిమిత్తంగా ఈ సదస్సును ఏర్పాటు చేస్తున్నట్లు ఎంఎల్‌సి చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో బైజూస్ విద్యా బోధన, డిజిటల్ తరగతులు ఏర్పాటు, కాంట్రాక్ట్ లెక్చరర్స్ క్రమబద్ధీకరణ, టోఫెల్ పరీక్షల శిక్షణ, తదితర అంశాలపై విద్యార్థులకు అందిస్తున్న ప్రోత్సాహాలపై ప్రవీణ్ ప్రకాష్‌కు కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేశారు.

వలంటీర్లతో మేకపాటి ఆత్మీయ సమావేశం



ప్రజాశక్తి-వరికుంటపాడు

మండల కేంద్రమైన వరికుంటపాడు స్థానిక ఎంపిడిఒ కార్యాలయ ఆవరణంలో ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో వలంటీర్లతో ఆత్మీయ సమావేశం శుక్రవారం నిర్వహించారు. ప్రభుత్వానికి వారధుల్లా పనిచేసి ప్రజలకు మేలు చేస్తున్న వలంటీర్ల సేవలు అమోఘమని ఆయన కొనియాడారు. ప్రభుత్వం త్వరలో మీ సేవలు గుర్తిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండలంలో కొత్తగా మంజూరైన వితంతు పింఛన్‌లను ఆయన లబ్ధిదారులకు అందచేశారు. కార్యక్రమంలో మండల వైసిపి కన్వీనర్ ఆంధ్రా బాల గురవరెడ్డి, మాజీ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ అలీ అహ్మద్, జెడ్‌పిటిసి రావెళ్ల నాగేంద్ర, ఎంపీపీ గవదకట్ల వెంకట లక్ష్మమ్మతో పాటు పలువురు కీలక నేతలు వేదికను అలంకరించి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పథకాలపై వివరించారు. మండలంలోని 24 పంచాయతీలకు సంబంధించిన కార్యక్రమంలో పాల్గొని మేకపాటి రాజగోపాల్ రెడ్డి చేసిన సూచనలను, సలహాలను ఆలకించారు.

ధరల నియంత్రణలో ప్రభుత్వాలు విఫలం

ప్రజాశక్తి-బిట్రగుంట

నిత్యావసర వస్తువులు ధరలను నియంత్రించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు రెహానా బేగం పేర్కొన్నారు. శుక్రవారం బోగోలు సిపిఎం కార్యాలయంలో పెరిగిన ధరలకు నిరసనగా ఆగస్టు 30 నుండి సెప్టెంబర్ నాలుగో తేదీ వరకు జరిగే ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని నిరసన ధర్నా వాల్‌పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రెహానా బేగం మండల సిపిఎం కార్యదర్శి తుమ్మల వెంకయ్య మాట్లాడుతున్నారు. పెరిగిన నిత్యావసర ధరలతో పేద, మధ్యతరగతి కుటుంబాల ప్రజలు బ్రతకలేని పరిస్థితిని తీసుకొచ్చారని పెట్రోల్, డీజిల్, గ్యాస్, విద్యుత్ ఛార్జీలు విపరీతంగా రాష్ట్రంలో పెంచడంతో ప్రజలు వలస వెళ్లే పరిస్థితిని కేంద్ర,



వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొచ్చారని పెరిగిన ఛార్జీలకు నిరసనగా సిపిఎం, సిపిఐలు చేపడుతున్న ఆల్ ది బెస్ట్ సమరభేరి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి చల్ల నరహరి, ఉపాధ్యక్షుడు ఎస్.కె అన్వర్ భాషా, విశ్వనాథరావుపేట శాఖ కార్యదర్శి ఎన్.రామయ్య తదితరులు పాల్గొన్నారు.

జీపు జాతా విజయవంతానికి పిలుపు

ప్రజాశక్తి ఆత్మకూరు అర్బన్

జిల్లా వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, ఆధ్వర్యంలో జరుగుతున్న జీపు జాతా విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు హర్ష అన్నారు. శుక్రవారం పట్టణంలో చెర్లో రమణారెడ్డి భవన్‌లో (సిపిఎం) కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హర్ష మాట్లాడుతూ నెల్లూరు జిల్లాలోని విద్యారంగా నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా జీపుజాతా జరుగుతుందని విద్యార్థులు నిరుద్యోగులు



వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ నాయకులు

అందరూ కూడా ఈ జీపు జాతాను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో బాలాజీ, అశోక్, ఖాదర్, పాల్గొన్నారు.

గ్రావెల్ అమ్ముకుంటూనే బెదిరింపులు

ప్రజాశక్తి-కావలి

కావలి ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి ఒకవైపు అక్రమ గ్రావెల్ అమ్ముకుంటుంటే, అదేమని అడిగితే పోలీసులతో బెదిరిస్తున్నారని, ఏమి జరిగినా తాను తగ్గేదిలేదని పి.ఎస్.ఆర్. చారిటబుల్ ట్రస్ట్ అధినేత పసుపులేటి సుధాకర్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక పట్టణంలోని పి.ఎస్.ఆర్. కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. గత మూడురోజులుగా రుద్రకోట గ్రామంలో కేజీఎఫ్ – 3 తరహాలో ఎంఎల్ఎ గ్రావెల్ తవ్వేస్తున్నారన్నారు. కావలి ఆర్‌డిఒ శీనానాయక్‌కు ఈ విషయంపై ఫిర్యాదు చేస్తే, తమకు సంబంధం లేదని అన్నారన్నారు. ప్రజలకి ఈ గ్రావెల్ మాఫియా గురించి తెలియజేయాలని వివిధ మార్గాల్లో ప్రచారం చేస్తున్నామన్నారు. అందులో భాగంగా గ్రావెల్ అక్రమ తరలింపుపై గోడపత్రికలు తయారు చేసి, అంటించామన్నారు. వాటిని మున్సిపల్ కమిషనర్ అదేశాలతో పారిశుధ్య సిబ్బందితో తొలగింపజేస్తున్నారని తెలిపారు. పైగా పోలీసులతో బెదిరింపులు చేయిస్తున్నారన్నారు. పోలీసులు కూడా తనకు కాల్ చేసి చెప్పారని తెలిపారు. అలా కాకుండా పోలీసులని కార్యకర్తల్లా



మాట్లాడుతున్న పసుపులేటి సుధాకర్

అడ్డుపెట్టుకుని బెదిరించడం, పోస్టర్లు చించేయడం దౌర్భాగ్యమన్నారు. ఆయన ఎన్నికల్లో అక్రమ మద్యం పంచి, సుకుమార్‌రెడ్డిని ఇరికించిన విషయం తెలుసన్నారు. తాను నేరుగా ఎదుర్కొంటున్నానని తెలిపారు. పోస్టర్లు అతికిస్తే తప్పు చేసామంటున్నారని అంటే గ్రావెల్ ఇలా తవ్వుతుంటే తప్పు కాదా అని ప్రశ్నించారు. ఈ ఎంఎల్ఎ 15వసంవత్సరాలుగా రాజకీయాల్లో ఉన్నాడని, గ్రావెల్, ఇసుక తోలుకోవడం తప్ప ఏమి చేశారో చెప్పాలని, తన కార్యకర్తల జోలికి వస్తే చూస్తూ ఊరుకోమన్నారు. గ్రావెల్ మాఫియాపై ఉక్కుపాదం మోపుతామని తెలిపారు.



సిపిఎం ఆధ్వర్యంలో సంతకాల సేకరణ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కారాన్ని కోరుతూ శుక్రవారం సంతకాల సేకరణ నిర్వహించారు. ఆగస్టు 30 తేదీ నుండి సెప్టెంబర్ 4వ తేదీ వరకు జరుగును సిపిఎం సమరభేరి జయప్రదం చేయాలన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధిక ధరలు నిరుద్యోగ సమస్యలను పరిష్కరించాలన్నారు. పెంచిన కరెంటు ఛార్జీలు తగ్గించాలని తెలిపారు. కరెంటు బిల్లులతో ముడిపెట్టి నిలిపివేసిన పింఛన్లు రేషన్ కార్డులు అమ్మవారి పథకాలు వెంటనే పునరుద్ధరించాలని ప్రజా సమస్యల పరిష్కారాన్ని కోరుతూ శుక్రవారం ఆత్మకూరు పట్టణంలోని మేదర వీధిలో ప్రజల వద్దకు వెళ్లి సంతకాల సేకరణ చేయించారు. సిపిఎం కమిటీ సభ్యులు గంటా లక్ష్మీపతి, ఐద్వా నాయకురాలు గుల్జార్‌బేగం, మహిళలు పాల్గొన్నారు.

సచివాలయంలో పరిశీలన



ప్రజాశక్తి-అనంతసాగరం

మండలంలోని ఉప్పల పాడు, పడమటి కంభంపాడు గ్రామ సచివాల యాల్లో మండల విద్యాశాఖ అధికారి బాలకృష్ణారెడ్డి సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బడి ఈడు పిల్లలందరినీ పాఠశాలల్లో గానీ, దీర్ఘకాలంగా బడి మానిన పిల్లలను ఓపెన్ స్కూల్ సిస్టమ్ ద్వారా పదవ తరగతి లేదా ఇంటర్ పరీక్షలకు రాసేందుకు చేర్పించాలని పిలుపునిచ్చారు. పడమటి కంభంపాడు ఎస్‌సి కాలనీలో విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించి 10 మంది బడి మానిన పిల్లలను ఓపెన్ స్కూల్ కింద రిజిస్టర్ చేయించారు. అనంతరం ఎంపియుపిఎస్, పికెపాడు ఎండిఎం తనిఖీ చేశారు. కార్యక్రమంలో వెల్ఫేర్ అసిస్టెంట్ రాజేంద్ర, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



సులభతరహా బోధన అందించాలి

ప్రజాశక్తి-ఉదయగిరి

విద్యార్థులకు ఉపాధ్యాయులు సులభ తరహాలో బోధన అందించాలని మండల విద్యాశాఖ అధికారి-1 షేక్ మస్తాన్ వలీ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ ప్రాథమిక ఎస్.బి పాఠశాలను ఆయన ఆకస్మియంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాల ప్రార్థనలో పాల్గొని విద్యార్థులకు విలువైన సందేశాలు చేసి వారితో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం తరగతుల వారీగా విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను నైపుణ్యాలను పరిశీలించి ఆంగ్లంలో విద్యార్థుల సామర్థ్యాలు నైపుణ్యాలు బాగున్నవని ఇంగ్లీష్ రైమ్స్ రాగయుక్తంగా పాడుతున్నారని ఉపాధ్యాయులను ప్రధానోపాధ్యాయులను అభినందించారు. బోధనోపకరణాలను ఉపయోగిస్తూ విద్యార్థులకు తెలిసిన విషయాల నుండి తెలియని విషయాలకు సులభరీతిలో బోధన చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు కప్పా.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



మరియమ్మను కలిసిన కాంగ్రెస్ నాయకులు

ప్రజాశక్తి-అనంతసాగరం

ఎపి కాంగ్రెస్ కమిటీ కోఆప్షన్ మెంబర్ వేము హరిబాబు, ఆత్మకూరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేము ప్రవీణ్ అశోక్ ఎఐసిసి కార్యవర్గ సభ్యులు కేరళ మాజీ ముఖ్యమంత్రి ఉమెన్ చాందీ సతీమణి మరియమ్మను కలిశారు. అనంతరం సొంత గ్రామం పుత్తుపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో ఆయన సమాధి వద్ద పుష్పగుచ్ఛం ఉంచి ఘనంగా నివాళులర్పించారు.

పలుచోట్ల నూతన పింఛన్లు పంపిణీ



ప్రజాశక్తి-మర్రిపాడు

పల్లవోలు సచివాలయం పరిధిలోని తిక్కవరం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన నూతన పింఛన్‌లను వైసిపి నాయకులు చంద్ర నారాయణ స్వామి, సర్పంచ్ రమాదేవి శుక్రవారం లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి, శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్ బోయపాటి నాగేశ్వరరావు, వెల్ఫేర్ అసిస్టెంట్ ఎర్రగంగు జగదీష్, బోయపాటి సుబ్బరాయుడు, గంగినేని వినోద్, గంగినేని అనిల్, ముప్పాళ్ల. హజరత్తయ్య, పెన్షన్ లబ్ధిదారులు, వలంటీర్ బోయపాటి. మహేశ్వరి పాల్గొన్నారు.




ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : మండలంలోని చెర్లోయడవల్లి గ్రామ సచివాలయంలో కొత్తగా మంజూరైన నాలుగు పింఛన్లను శుక్రవారం సచివాలయంలో ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి, సర్పంచ్ చెవిరెడ్డి ప్రభావతి ఆధ్వర్యంలో నూతనంగా మంజూరైన పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజా సంక్షేమం దృష్టిలో పెట్టుకొని అర్హులైన లబ్ధిదారులకు పార్టీలకతీతంగా పింఛన్లు మంజూరు చేస్తున్నారన్నారు. అందుకుగానూ ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సంపూర్ణ, సచివాలయ సిబ్బంది, తదితరులున్నారు.



ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : మండలంలోని అప్పారావుపాలెం సచివాలయంలో కొత్తగా మంజూరైన పెన్షన్లను స్థానిక ఎంపిటిసి సభ్యులు పెమ్మసాని వేణమ్మ, చంద్రా హజరత్ నాయుడు శుక్రవారం నూతనంగా మంజూరైన 8 మందికి వైఎస్ఆర్ పెన్షన్ కానుకను పంపిణీ చేశారు. సచివాలయ కన్వీనర్ హజరత్ నాయుడు ఈ సందర్భంగా లబ్ధిదారులు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి, ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నరసింహులు, వలంటీర్స్, గృహ సారథులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అల్లూరు : మండల వ్యాప్తంగా పలు సచివాలయాలలో నూతనంగా మంజూరైన పింఛన్లను అందజేసే కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు. మండల పరిధిలో మొత్తం 1680 నూతన సామాజిక పింఛన్లు మంజూరు కాబడ్డాయి. సదరు లబ్ధిదారులకు అందరితో పాటుగా శుక్రవారం ఈ పింఛన్లు అందజేసే కార్యక్రమాన్ని అధికారులు చేపట్టారు. ఇందులో భాగంగా అల్లూరులోని ఒక్కటి, రెండు, మూడు, నాలుగు, సచివాలయాల పరిధిలో పలువురు లబ్ధిదారులకు నగర పంచాయతీ కార్యదర్శి వరప్రసాద్ ఆధ్వర్యంలో పింఛన్లు సచివాలయ కార్యాలయం వద్ద లాంఛనంగా అందజేశారు. ఈ సందర్భంగా కార్యదర్శి వరప్రసాద్ మాట్లాడుతూ మరికొన్ని పెన్షన్లు వెరిఫికేషన్ దశలో ఉన్నాయని మూడు రోజుల్లో ఆ ప్రక్రియను పూర్తి చేసి అందరికీ పెన్షన్లు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో సచివాల వెల్ఫేర్ అసిస్టెంట్లు మణికంఠ, నాగేశ్వరరావు, నిరంజన్, మండల వైసిపి నాయకులు నీలం సాయికుమార్, కరేటి దైవదీనం, చెంతాటి కరుణాకర్, షేక్ ఉస్మాన్ షరీఫ్, చెంతాటి శ్రీనివాసులు, బత్తుల సుధాకర్, భాస్కర్, పలువురు లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.



ఊహించని రీతిలో పింఛన్లు పెంపు

ప్రజాశక్తి-ఉదయగిరి

ఎవరూ ఊహించని రీతిలో వైఎస్ఆర్ పెన్షన్‌లను పెంచిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందని నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక స్త్రీ శక్తి భవనంలో నూతనంగా మంజూరైన 253 పెన్షన్‌ను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకప్పుడు పెన్షన్ మంజూరు కావాలంటే నాయకుల చుట్టూ అధికారుల చుట్టూ కాళ్లు అరుగేలా తిరిగే వారని నేడు అలాంటి పరిస్థితి లేదన్నారు. వలంటీర్ వ్యవస్థతో అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్ మంజూరు చేసి ప్రతినెలా ఒకటో తేదీ తెల్లవారు కముందే ఇంటి వద్దకే పెన్షన్ అందించిన ఘనత మన ముఖ్యమంత్రికే దక్కిందన్నారు. ఆనాటి పాదయాత్రలో భాగంగా వృద్ధులు, వికలాంగులు, వితంతువులు ఒంటరి మహిళలు డయాలసిస్ పక్షవాతం పేషెంట్ల కష్టాలు చూసి చలించిపోయిన జగనన్న ముఖ్యమంత్రి అయ్యాక నిండు భరోసా కల్పించారన్నారు. ఎవరిపై ఆధారపడకుండా జీవించే హక్కును వారికి కల్పించి ఇంటి పెద్ద కొడుకులా స్వతంత్రంగా జీవించే హక్కును కల్పించారన్నారు. 2024లో మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకునే బాధ్యత మనందరిపై ఉందని ప్రతి ఒక్కరూ సైనికుడిగా పని చేయాలన్నారు. కార్యక్రమంలో యువ నాయకులు మేకపాటి అభినయరెడ్డి, జిల్లా కోఆప్షన్ సభ్యులు గాజుల తాజుద్దీన్, మాజీ సొసైటీ చైర్మన్ మూలే వినయ్ రెడ్డి, సొసైటీ అధ్యక్షులు రమణారెడ్డి, మండల కన్వీనర్ అక్కి భాస్కర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షురాలు మట్ల శాంతి, ఎంపిటిసి గొల్లపల్లి తిరుపతయ్య మండల కోఆప్షన్ సభ్యులు సుభాని, సర్పంచులు కల్లూరు వెంకటేశ్వర రెడ్డి గౌస్ మొహిద్దీన్ మండల జెసిఎస్ అధ్యక్షులు కల్లూరు కష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెన్షన్ పత్రాలు పరిశీలన

ప్రజాశక్తి-ఉదయగిరి : నూతనంగా మంజూరైన పెన్షన్ ధ్రువ పత్రాలను శుక్రవారం ఇన్‌ఛార్జి ఎంపిడిఒ మల్లికార్జున పరిశీలించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ మండలంలోని 17 పంచాయతీల పరిధిలోని 12 సచివాలయాల పరిధిలో నూతనంగా 131 పింఛన్లు మంజూరయ్యాయని తెలిపారు. అందులో భాగంగా ఉదయగిరి- బిట్ 1,2,3 సచివాలయాలు కొండాయపాళెం, వెంగళరావునగర్, అప్పసముదరం, తిరుమలాపురం సచివాలయాల పరిధిలోని లబ్ధిదారుల ధ్రువపత్రాలను పరిశీలించామన్నారు. శనివారం శకునాలపల్లి సచివాలయంలో నేలటూరు, బండగానిపల్లి, కుర్రపల్లి పల్లి, శకునాలపల్లి, కృష్ణంపల్లి సచివాలయాలు లబ్ధిదారుల ధ్రువ పత్రాలను పరిశీలించారు. కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ సమద్ పాల్గొన్నారు.